# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది.19-05-2018.

## విజయవాడ ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ సిబ్బందితో ప్రత్యేక డ్రంక్ & డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ వాహన దారులకు కౌన్సిలింగ్

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా ఐ.పి.ఎస్ గారి పర్యవేక్షణలో విజయవాడ నగరంలోని వివిద కూడళ్ళనందు ట్రాఫిక్ పోలీసు అధికారులు మరియు లా అండ్ ఆర్డర్ సిబ్బందితో డ్రంక్ అండ్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో ది.18.05.2018న రాత్రి 10.30 నుండి 12.30 గంటల వరకు ట్రాఫిక్ అధికారులు మరియు లా & ఆర్డర్ సిబ్బందితో కలసి సంయుక్తంగా వాహన చోదకులపై ప్రత్యేక డ్రంక్ & డ్రైవ్‌ను నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా విజయవాడ నగరంలోని వివిద ప్రాంతాలైన 1) ఘాట్ రోడ్డు, 2) వై.వి రావ్ ఎస్టేట్, 3) గొల్లపూడి వై జంక్షన్, 4) వెటర్నరీ జంక్షన్, 5) ఫుడ్ జంక్షన్, 6) బుడమేరు వంతెన జంక్షన్, 7) పడవల రేవు, 8) పి.సి.ఆర్ జంక్షన్, 9) గ్లాస్‌కో సెంటర్, 10) యనమలకుదురు శివాలయం రోడ్డు, 11) ఎన్.టి.ఆర్ సర్కిల్, 12) రామవరప్పాడు రింగు వద్ద ట్రాఫిక్ అధికారులు మరియు లా అండ్ ఆర్డర్ సిబ్బందితో కలసి డ్రంక్ & డ్రైవ్‌ను నిర్వహించడం జరిగింది.

ఈ క్రమంలో మద్యంసేవించి వాహనాలను నడుపుతున్న వాహన చోదకులను ఆపి 149-మోటారు సైకిళ్ళను, 22-ఆటోలను, 34-కార్లను, 7-లారీలు మరియు 2-బస్సులు మొత్తం-214 వాహనాలను సీజ్ చేయడం జరిగినది. ఇందులో భాగంగా మద్యం సేవించి వాహనాలను నడుతున్నందున వాహనాలను సీజ్‌చేసి, వాహనాలను నడుపుతున్న వారిపైన మరియు వాహన యజమానిపై మోటారు వాహనాల చట్టప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుంది.

ఈ నేపథ్యంలో మద్యం సేవించి వాహనాలను నడుపుతున్న వాహన చోదకులను ఆపి మోటారు వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడంతో పాటు ఆయా వాహనాలను సీజ్ చేయడం, అనంతరం వారికి ది.19.5.2018వ తేది మధ్యహానం 2.30 నుండి 4 గంటల వరకు బందర్‌రోడ్డు లోని వ్యాస్ కాంప్లెక్స్ నందు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిలింగ్ నందు మద్యం సేవించి వాహనాలు నడుపడం వలన కలిగే అనార్ధాలను వివరిస్తూ ట్రాఫిక్ పోలీసు అధికారులు, మానసిక వైద్యనిపుణులు మరియు కళాశాల అద్యాపకులతో కౌన్సిలింగ్ నిర్వహించి, వారితో మరలా మద్యం సేవించి వాహనాలను నడపమని వారితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా మద్యం సేవించి పలుమార్లు వాహనం నడిపి పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్‌ను రద్దు చేయు నిమిత్తం ఆర్.టి.ఏ శాఖ అధికారులకు సిఫారస్సు చేయడం జరుగుతుందని వారికి తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఇంఛార్జ్ ట్రాఫిక్ డి.సి.పి శ్రీ టి.రామప్రసాదరావు గారు, ట్రాఫిక్ ఏ.డి.సి.పి. శ్రీ నాగరాజు గారు, ట్రాఫిక్-1 ఏ.సి.పి శ్రీ మురళీకృష్ణ గారు, ట్రాఫిక్-2 ఏ.సి.పి శ్రీ డి.శ్రావణ్ కుమార్ గారు, ట్రాఫిక్-3 ఏ.సి.పి శ్రీ రమేష్ గారు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, మరియు ఎస్.ఆర్.ఆర్ కళాశాల ప్రిన్సిఫల్ శ్రీ కె.జోషి గారు, లయోలా కళాశాల ప్రొఫేసర్ శ్రీ కుమార్ గారు, మానసిక వైద్య నిపుణులు శ్రీ పామర్తి కృష్ణ దాసు గారు, పోలీస్ యూనిట్ వైద్య నిపుణులు శ్రీ రవిరామ్ గారు తదితరులు పాల్గొన్నారు.

--xx--